**సైన్స్‌ఫాంటసీ కథలు** **ఈ నెల నుంచీ ప్రారంభం**

'సైన్స్ ఫిక్షన్' అంటే సైన్స్ అంశాల ఆధారంగా అల్లిన కాల్పనిక కథలు. విదేశాలలో 'సైన్స్ ఫిక్షన్' రచన ఓ ప్రత్యేక సాహిత్య ప్రక్రియ కానీ మన తెలుగు సాహిత్యంలో రచయితలు ఈ ప్రక్రియపై అంతగా ఉత్సాహం చూపడం లేదు. ఎందుకంటే సైన్స్ ఫిక్ష రాయడంలో ముందుగా భాష అడ్డొస్తుంది. ఎక్కువగా ఇంగ్లీషు పదాలు వాడాల్సి వస్తుంది. తెలుగు పదాలు వాడితే అర్థ కావడం అటుంచి, అవి చదువుతూంటే అయోమయం పెరుగుతుంది. మరో కష్టం ఏమిటంటే విజ్ఞానశాస్త్ర అంశాలను వి రించాల్సి రావడం. అయినా సరే తెలుగు పాఠకులకు సీరియస్ సైన్స్ ఫిక్షన్‌ను పరిచయం చేయాలనే సంకల్పంతో ఈ సి స్‌ను మొదలుపెడుతున్నాం. అయితే సైన్స్ ఫిక్షన్ కథలు ఫాంటసీలు కావు. ప్రఖ్యాత సైన్స్ ఫిక్షన్ రచయిత ఆర్థర్.సి.క్లార్క్ ప్రకార 'భవిష్యత్తులో నిజమయ్యే అవకాశం ఉండి, అలా మాత్రం జరగకూడదని మనం ఆశించేటటువంటి కథలు సైన్స్ ఫిక్షన్ కథలు ఇందుకు భిన్నంగా అలా జరిగే అవకాశం లేనివి, కానీ జరిగితే బాగుండునని మనం కోరుకునేవి సైన్స్ ఫాంటసీ కథలు' ఈ నిర్వచనాన్ని దృష్టిలో పెట్టుకుని నిజాలకు వీలైనంత దగ్గరగా ఉంటూ రాసిన కథలివి. చదివి ఎలా ఉన్నాయో చెబుతారుగా!

# ప్రయోగం

తాను చేసిన పొరపాటు వెంటనే అర్థమైంది అవినాష్‌కు. కానీ అంతరిక్షంలో అందునా అస్సలు పరిచయం లేని గ్రహంలో, ఒక్క చిన్న పొరపాటుకయినా అతి పెద్ద శిక్షను అనుభవించకతప్పదు. ఆ శిక్ష మరణమేనని అవినాష్‌కు తెలుసు.

తప్పుచేసేటప్పుడు ఇదీ తప్పు అని స్పష్టంగా తెలియకున్నా ఏదో తప్పు జరుగుతోందని మనసు గ్రహిస్తుంది. పరిశోధక నౌక 'ప్రోబ్ ఎక్స్‌ఎక్స్-1' బుధ గ్రహంలోని 'హేమ'ప్రాంతాన్ని తాకేందుకు సిద్ధమవుతోంది. ఎంతో నైపుణ్యంతో 'ప్రోబ్ ఎక్స్ ఎక్స్-1' నేలను, బుధగ్రహం నేలను తాకేందుకు సిద్ధం చేయసాగాడు అవినాష్.

అవినాష్‌కు ఎంతో ఉద్విగ్నంగా ఉంది. ఆనందంగా ఉంది.

వైజ్ఞానిక పురోభివృద్ధిలో మానవజాతి మరో అడుగు ముందుకేస్తోంది. ఆ అడుగు తన ద్వారా పడుతోంది. బుధగ్రహంపై అడుగిడుతున్న తొలి మానవుడు తానే!

'ప్రోబ్ ఎక్స్‌ఎక్స్-1' కిటికీలోంచి బయట కనపడుతున్న దృశ్యాలను ఆత్రంగా చూస్తున్నాడు అవినాష్. ఎప్పుడు బుధ గ్రహంపై కాలిడతానా, తన పేరు చరిత్రపుటల్లో చిరస్థాయిగా ఉంటుందా అని ఆత్రంగా ఉంది అతనికి.

ఇంతలో దూరంగా ఏదో చటుక్కున మెరిసింది. బుధగ్రహ ఆకర్షణ శక్తి ఎంత బలహీనమైనదంటే కనీసం వాతావరణాన్ని కూడా పట్టి బంధించలేదు.

కాబట్టి అందమైన సూర్యోదయాలు, సూర్యాస్తమయాలు, గాలులు వీచడం వంటివేవీ ఇక్కడ ఉండవు.

పైగా బుధగ్రహంపై జీవరాశులు లేకపోవడంతో అటు, ఇటూ కదిలేవీ ఏవీ ఉండవు. అందుకే ఏదో మెరిసినట్టయి కదులుతున్నట్టు అనిపించడంతో అవినాష్ దృష్టి చెదిరింది. ఆ వైపు దృష్టి మళ్లడంతో నౌక నిలబడేందుకు కాళ్లను విడుదల చేసే మీటను నొక్కేబదులు, కాళ్ళు ముడుచుకునేట్టు చేసే మీటను నొక్కాడు.

**కస్తూరి మురళీకృష్ణ**

పొరపాటు గ్రహించి సరిదిద్దుకునేలోగా 'ప్రోబ్ ఎక్స్‌ఎక్స్-1' బుధగ్రహం నేలను తాకింది. నేలను తాకుతూనే కాస్త పైకి ఎగిరింది. అయితే దాన్ని క్రిందకు ఆకర్షించేంత ఆకర్షణశక్తి బుధగ్రహానికి లేకపోవడంతో 'ప్రోబ్ ఎక్స్‌ఎక్స్-1' పైపైకి ఎగరసాగింది.

అవినాష్ తన తప్పును గ్రహించాడు. త్వరలో తను నౌకపై పట్టు సాధించకపోతే అది అలాగే అంతరిక్షంలోకి ఎగిరిపోతుంది.

ఎందుకంటే గ్రహానికి అంతరిక్షం నుంచి వేరు చేసే వాతావరణం లేకపోవడం వల్ల గ్రహ ఉపరితలంపైకి ఎగరడం అంటే అంతరిక్షంలోకి ఎగరడమే. పైగా సూర్యుడికి అతి దగ్గరగా కేవలం 36 మిలియన్ల మైళ్ళ దూరంలో మాత్రమే ఉన్న గ్రహం కావడంతో ఈ గ్రహంపై సూర్యుడి ఆకర్షణశక్తి ప్రభావం అధికంగా ఉంటుంది. దాంతో ఏ మాత్రం పొరపాటు చేసినా తన నౌక సూర్యుడివైపు ఆకర్షితమవుతుంది.

అవినాష్ కళ్లముందు తన నౌక మండే అగ్నిగోళంలోకి దూసుకుపోతున్న దృశ్యం కనిపించింది. అతని ఒళ్ళు జలదరించింది. తన నౌక, నిజానికి సూర్యగోళం దరిదాపులకు కూడా పోలేదు. తన నౌక సూర్యుడి వేడిని తట్టుకునేట్టు నిర్మించినా అది బుధగ్రహానికే పరిమితం. సూర్యుడి వేడిని తట్టుకోలేదు. సగం దూరంలోనే తాను ఆవిరైపోతాడు. తన నౌక ఆవిరైపోతుంది.

అతనికి తాము బుధగ్రహం వేడిపై చేసిన పరిశోధన గుర్తుకు వచ్చింది. వాతావరణం లేని గ్రహంపై సూర్యకాంతి ప్రభావం ఎలా ఉంటుందో చూడాలని, తమ మదర్‌షిప్ 'విశ్వం-3003' కెప్టెన్ కరాళ్ బుధగ్రహంపై తమ రోబో ద్వారా ఓ పెద్ద చెక్కముక్కనుంచాడు.

తెల్లవారి సూర్యకిరణం పడడంతోటే అది నల్లగా మారింది. క్షణంలో బూడిదయింది. అదే వాతావరణం ఉన్న గ్రహంలో అయితే భగ్గుమని విస్ఫోటనం చెందేది. వాతావరణం లేకపోవడంతో

గయి ఆవిరైపోయింది.

అయితే సూర్యుడికి దగ్గరగా ఉంది కాబట్టి ధగ్రహం అన్నింటికన్నా వేడిగా ఉంటుందను ంటే పొరపాటు. బుధగ్రహం కన్నా శుక్రగ్రహం ష్ణోగ్రత ఎక్కువ ఉంటుంది. ఆ గ్రహ వాతావ ం వేడిని పట్టి బంధిస్తుంది. బుధగ్రహంలో తావరణం లేకపోవడం వల్ల తొంభై శాతం వేడి ంతరిక్షంలోకి పరావర్తనం చెందుతుంది. అయినా కే బుధగ్రహంలో వేడికి సీసం కూడా కరిగిపో ంది.

ఇది గుర్తుకువచ్చి అవినాష్ ఒళ్ళు జలదరించింది. తానూ విశ్వంలో బూడిదై ఆవిరైపోతాడా?


ఒడుపుగా తన నౌకను క్రిందకు దింపసాగాడు. పైకి లాగుతున్న ఆకర్షణశక్తికి, క్రిందికి లాగుతున్న యాంత్రికశక్తికీ నడుమ ఊగిసలాడుతున్నట్టు ఒక్క క్షణం ఆగింది నౌక. నెమ్మదిగా దిగనారంభించింది.

నౌక నేలను తాకేందుకు సిద్ధమవుతుండగా కాళ్ళు తెరుచుకునే మీట నొక్కాడు.

కానీ ఇందాక జరిగిన ప్రమాదంలో ఒక కాలు దెబ్బతిన్నట్టుంది. నౌక ఒకే కాలితో నేలను తాకి స్థిరంగా ఉండలేక ఒకవైపు పడి, పల్టీలు కొట్టసాగింది. సాధారణంగా పైన, క్రింద అనే భావనలు ఆకర్షణశక్తి లేని గ్రహం మీద అర్థంలేని భావాలు. దాంతో ఇది అర్థం చేసుకోలేని అవినాష్ ప్రపంచం తల్లక్రిందులైంది. తాను పైకి లేస్తున్నాడో, క్రింద పడుతున్నాడో అర్థంకాలేదు.

ఒక్క క్షణం కొండపైకి ఎక్కుతున్న భావన కలిగితే మరోక్షణం లోయలోకి జారుతున్న అనుభూతి కలుగుతోంది.

అంతరిక్షంలో, భావరహిత స్థితిలో వ్యోమగా



ములకు తరచు కలిగే భ్రమ ఇది అని అవినాష్‌కు తెలుసు. కానీ ఆ భ్రమ ఎంత బలంగా ఉందంటే అదే నిజం అనిపిస్తోంది.

తనపై తాను పట్టుసాధించి, నౌక కదలికలను నియంత్రించే మీటను నొక్కాడు. ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఎక్విప్‌మెంట్ పని వల్ల నౌక కదలికలను ఆపి స్థిరంగా ఉంది.


ఒక్క క్షణం ఇంకా ఏం చేయాలో తోచలేదు అవినాష్‌కు. తన ఈ పల్టీల వల్ల అనుకున్న స్థలాన్ని దాటి ఎంతో దూరం వచ్చేశాడు. తానున్న ప్రాంతాన్ని తెలిపే కంప్యూటర్ ముక్కలయింది. మదర్‌షిప్‌ను సహాయం కోరడం కన్నా వేరే ఏమీ చేయలేడు. సహాయం కోసం 'విశ్వం-3003' ట్రాన్స్‌మీటర్ మీట నొక్కాడు. ఏమీ కాలేదు.

అవినాష్ శరీరంలో వణుకు ప్రారంభమైంది. చుట్టూ అనంతమైన శూన్యం. ఆపై అంతులేని నిశ్శబ్దం. ఆకాశంలో తారలు స్థిరంగా, తెల్లగా వెలుగుతున్నాయి.



## కృషికి తగిన గుర్తింపు

శివపుత్రుడు చిత్రంతో జాతీయ స్థాయిలో ఉత్తమ నటుడి అవార్డు గెలుచుకున్న విక్రమ్ 'అన్నియన్' (అపరిచితుడు)గా అద్భుతమైన నటనని కనబరచిన సినిమా అన్ని రికార్డుల్ని అధిగమించవచ్చని సినీవర్గాల అంచనా. తెలుగులోనూ అనువాదమై 'అపరిచితుడు'గా విడుదలైన ఈ సినిమా ఇక్కడ కూడా ఘనవిజయాన్ని సాధించింది. ఈ సినిమా తెలుగు డబ్బింగ్ హక్కులే 9 కోట్లు అంటున్నారు. దాదాపు 27 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమాని తనదైన స్టయిల్‌లో దర్శకుడు శంకర్ తీసాడు. 'బాయ్స్' పరాజయంతో మరింత కసిగా ఈ సినిమాని చిత్రీకరించిన శంకర్ కృషి విక్రమ్ టాలెంట్‌కి తగిన రెస్పాన్స్ లభించిందన్నమాట.




తనను రక్షించగలిగే మదర్‌షిప్‌తో సంబంధం తెగిపోయింది. అం విశాల విశ్వంలో తనకు అస్సలు పరిచయం లేని 4878 కిలోమీటర్ల వ్యాసం గల గ్రహంలో తాను ఒంటరి!

ముందు అంతరిక్షంలోకి ఎగిరితే మదర్‌షిప్ దృష్టిని ఆకర్షించవచ్చు కున్నాడు.

కానీ 'ఇంజన్ ఫెయిల్యూర్' అంది కంప్యూటర్.

'ఎమర్జెన్సీ' మీట నొక్కాడు.

నౌక చివర్నించి ఏదో దూసుకుంటూ అంతరిక్షంలోకి వెళ్లింది. చిక్కగా ఉన్న అంతరిక్షంలో మెరుపులు మెరిశాయి.

తాను ప్రమాదంలో ఉన్నానని మదర్‌షిప్‌కు అర్థమవుతుంది.

కానీ వారు తానెక్కడున్నానో గ్రహించి తనని వెతుక్కుని వచ్చేం ఎంత సమయం పడుతుంది?

వారెప్పుడు వస్తారో అని ఈ శూన్యంలో ఎదురుచూస్తుండడం భయంకరం?

వ్యోమ ప్రయాణానికి ముఖ్యంగా గ్రహాల్లో అడుగిడేవారికి ఇచ్చే శిక్ష ఇలా ఒంటరిగా అపరిచిత గ్రహాల్లో చిక్కుబడ్డప్పుడు మనస్సులో భయాలను అధిగమించడంలో శిక్షణనిస్తారు.

కానీ ఎంతయినా శిక్షణ వేరు, నిజం వేరు. నిజంగా అటువంటి పరి ఎదురయినప్పుడు తన భయాలను అదుపులో పెట్టుకోలేకపోతున్నాడు నాష్.

తాను బుధగ్రహానికి వచ్చిన ప్రయోగం విఫలమైంది. ఇప్పుడు త ప్రాణాలతో బయటపడగలడా, లేడా అన్నది ప్రశ్న అయింది. తనకేదో జర తుందని నిరాశావాదం వైపు మొగ్గడం జంతువుల నుంచి మనిషికి వా త్వంగా లభించిన లక్షణం దాన్ని దాటి ఎదగాలి మనిషి.

'నాకేంకాదు. నన్ను సమయానికి రక్షిస్తారు' తన మనసుకి తాను చెప్ప సాగాడు అవినాష్. కానీ తన మాటలపై తనకే నమ్మకం లేదు. ఇక మనసుని ఒప్పిస్తాడు?

ఎందుకంటే అన్నిటికన్నా పెద్ద ప్రమాదం బుధగ్రహపు అంచులలో పొం ఉంది. అది సూర్యుడు.

భూమి కొలత ప్రకారం తన చుట్టూ తాను తిరిగేందుకు బుధగ్రహా 59రోజులు పడుతుంది. అదే సూర్యుడి చుట్టూ తిరిగేందుకు 88రోజులు ప తుంది.

అంటే బుధగ్రహంలోని ఏ ప్రాంతంలో అయినా సూర్యోదయాని సూర్యాస్తమయానికి నడుమ ఉండే సమయం 88రోజులన్న మాట. ఉదయ పూట 450 డిగ్రీలున్న ఉష్ణోగ్రత రాత్రిళ్ళు మైనస్ 185 డిగ్రీలకు పడి తుంది.

ఉదయం పూట వేడికి బుధగ్రహ ఉపరితలం మొత్తం కరిగి, కుతకు ఉడికే ద్రవమైతే, రాత్రి చలికి గట్టిపడుతుంది. అందుకే తాము రాత్రి స యంలో నౌకను చీకటి ప్రాంతంలో దింపారు. కానీ గంటలో సూర్యోదయ వుతుంది.

త్వరగా వచ్చేయాలని చెప్పాడు కెప్టెన్. అంటే ఇంకాస్సేపటిలో ఇప్పుడ ఘనంగా ఉన్నదంతా 88రోజులపాటు కుతకుత ఉడికే ద్రవంలా మారుతుం ఈలోగా తనను రక్షించకపోతే తాను...

అవినాష్ ఒళ్ళు జలదరించింది. తన నౌకకు వేడి నిరోధక పలకలున్నాయి కానీ అవి ఈ నిరంతర వేడి తాకిడిని ఎక్కువకాలం తట్టుకునేందుకు సరిపోవ పైగా తన శరీరంలో వాతావరణం ఉంది. బయట అంతా శూన్యం. తన నౌకక రంధ్రం పడితే తనలోని వాతావరణం శూన్యంలోకి పరుగెత్తుకుపోతుంది. పరుగెత్తడంలో తన లోపలి భాగాలన్నిటినీ వెంట తీసుకువెళుతుంది. అయి వేడికి తాను ముందు ఉడుకుతాడా? ముందు తన శరీరంలోని భాగాల

ంలో వెదజల్లబడతాయా?

తనకు ఎటువంటి మరణం రాసిపెట్టి ఉంది?

అంతలో అతని దృష్టి ఆకాశంపై పడింది. అతని ఒళ్ళు జలదరించింది. ప తెరచుకుని ఉండిపోయింది.

అంతవరకూ తెల్లగా ఉన్న ఆకాశతారాపై వెండి మల్లెల్లా మెరుస్తూ కనిపిస్తు యి. నక్షత్రాలు (వాతావరణం లేకపోవడంతో తారలు మిణుకుమిణుకుమ ). రంగులు మారవు) అంతలో క్షణంలో ఒక వెలుగు రేఖ కనిపించింది. ఫ భళ్ళున సూర్యోదయమైంది. ఒక్కక్షణం పాటు సూర్యుడి 'కరోనా' కని చింది.

ఇది భూగ్రహంలో కేవలం గ్రహణం సమయంలో కనిపిస్తుంది. ఇక్కడ త్రం రోజూ కనిపిస్తుంది. వెంటనే చండ ప్రచండంగా సూర్యుడు ఆకాశం కి వచ్చేశాడు.

తెల్లటి వెలుగులో కళ్ళు చెదిరేట్టు మెరుస్తున్న సూర్యుడు తన లక్షల కోట్ల ణాల సుత్తులతో బుధగ్రహం ఉపరితలాన్ని మోదసాగాడు.

తొలి సూర్యకిరణం తోనే వేడి తెలిసింది అవినాష్‌కు. నౌక చుట్టూ ఎన్ని ల్టర్లున్నా అది తన మరణాన్ని కొద్దికాలం వెనక్కి నెడుతుంది తప్ప ఆపలేదని ర్థమైంది.

అతని కళ్లముందే అతని చుట్టూ ఉన్న బుధగ్రహం నేల అంతా వెలుగు స్ఫోటనం చెందినట్టు వెలిగిపోతోంది. కళ్ళు మిరుమిట్లు గొలిపే లక్షలాది ార్యుల మెరుపు అది.

అవినాష్ తల తిరగసాగింది. ఆ వెలుతురు భరించలేని అతని మెదడు మలోకి వెళ్లిపోయింది.

అతని కళ్లముందు వెన్నెల కనిపిస్తోంది. అనంతమైన సముద్రకెరటాలపై ృత్యం చేస్తున్న వెన్నెల కిరణాల కన్యలు అతడిని చుట్టుముడుతున్నారు.

నౌకలో వేడి అధికమైంది. చుట్టూ అంత వెలుతురులోనూ ఏమీ కనబడడం ేదు. భయంకరమైన వెలుతురులో ఏదో అందం ఉంది. ఇది చూస్తూ మరి ంచడం ఎంత అద్భుతం.

తన నౌక క్రింద నేల కరిగిపోవడం తెలుస్తోంది. సముద్రం ఒడ్డున, అలల తాకిడికి కాళ్ల క్రింద ఇసుక జారిపోతూంటే కలిగే అనుభూతి గుర్తుకువచ్చింది అవినాష్‌కు. నెమ్మదిగా నౌక ఫిల్టర్లు కరగడం తెలుస్తోంది.

ఇక తనకు విముక్తి లభిస్తోంది. బహుశా భవిష్యత్తులో ఈ ప్రాంతానికి తన పేరు పెడతారేమో!

అతని శరీరం కొలిమిలో పెట్టినట్టు మండసాగింది. స్పృహ తప్పే ముందు సూర్యుడికి అడ్డుగా ఏదో పక్షి వచ్చినట్టనిపించింది. తనపై నీడ పడ్డట్టనిపించింది.

నవ్వుకున్నాడు అవినాష్.

ఎండవేడికి అడ్డులేని చోట నీడను ఊహించడం మనిషి మనస్తత్వం. ఆశా భావానికి నిదర్శనం అనుకున్నాడు.

అవినాష్ శరీరంలోని నీరంతా ఆవిరైపోయింది. అతను గాలిలో తేలసాగాడు. చిత్రం...పైన ఎగుర్తూంటే వేడి ఎక్కువ అయ్యే బదులు శీతలంగా అని పిస్తోంది. మరణం చల్లగా ఉంటుంది కాబోలు.

* * *

"గుడ్...మన పరిశోధన విజయవంతమైనట్టే. బుధగ్రహంపై నాలుగు గంటలు ఉండగలగడం సాధ్యమని తేలింది. ఇంకా కొంత ప్రయత్నిస్తే బుధగ్రహంలో మనం నివాసాలు ఏర్పరచుకోవడం సాధ్యమౌతుంది" అన్నాడు శాస్త్రవేత్త విలియం వీరసేన.

"అది సాధ్యమవడానికి ఎంతకాలం పట్టవచ్చు?" అడిగాడు భూగ్రహ అధ్యక్షుడు అరవింద్ ఆళ్వార్.

"అది చెప్పలేం"

"అదేదో త్వరగా కానీయాలి. ఇప్పటికే ఖండాల్లో మంచు కరిగిపోయింది. వేసవికాలం ఉష్ణోగ్రత వంద డిగ్రీలు దాటుతోంది. ఇక కొన్నాళ్లలో భూగ్రహం నివాసయోగ్యం కాదు. ముఖ్యం వాతావరణం పూర్తిగా విషవాయువుల మయమై పోయింది. భూమికి ప్రత్యామ్నాయం త్వరలో వెతుక్కోవాలి. అది సాధ్యమేనని మన ప్రయోగం నిరూపిస్తోంది. దీని ఆధారంగా భూమిపై కూడా కొన్ని ప్రయోగాలు చేసి చూస్తాం"

"కానీయండి" అంటూ వెళ్ళిపోబోతూ ఆగాడు అధ్యక్షుడు అరవింద్.

"ఇంతకీ అవినాష్‌కి ఎలా ఉంది? ఆ అనుభవం నుంచి తేరుకున్నాడా?"

"అతనికి తన అనుభవం మనం ల్యాబ్‌లో కల్పించిన భ్రమ అని ఇంకా తెలియదు" నవ్వాడు అరవింద్.

"భ్రమలో ఉన్న ఆనందం నిజంలో లేదు" అంటూ వెళ్లిపోయాడు.

★

## సూర్యరశ్మితో జీవితం

మైఖేల్ వెర్నెర్ అనే జర్మన్ సైంటిస్టు గతనాలుగు సంవత్సరాలుగా కేవలం నీళ్ళు మాత్రమే త్రాగి సూర్యరశ్మితో స్నానం చేసి జీవిస్తున్నాడట. తన అనుభవాలను పొందుపరచి అతనో పుస్తకాన్ని రాశాడు. మొక్కలు నీళ్లతోటి ఫోటో సింథసిస్‌తోటి ఎలా బ్రతకగలుగుతున్నాయో తాను కూడా అలా ఎందుకు బ్రతకలేనని అతను చేసిన ప్రయోగమే ఇది. నీళ్లతో పాటు కేవలం ఫలరసం తీసుకుంటూ సూర్యరశ్మిలో కొన్ని గంటలు గడుపుతూ అతను జీవించగలుగుతున్నాడట. చిత్రమేమిటంటే ఈ పరిశోధన తర్వాత అతని బరువుకూడా పెరిగిందట. 'శాస్త్రీయంగా ఎందుకిలా జరుగుతోందో నేను చెప్పలేను. కొంతవరకూ నా విశ్వాసమే నన్నిలా నడిపిస్తోంది' అంటున్నాడీ శాస్త్రజ్ఞుడు.

## ఎలుగుబంట్ల బెడద!

రుమేనియాలో కోవాస్నా అనే ఊళ్ళోకి రాత్రిళ్లప్పుడు ఎలుగుబంట్లు వచ్చి మనుషుల్ని తెగ హింసిస్తున్నాయట. వాటిని ఎలా ప్రతిఘటించాలో తెలీక వాటికి ఎరగా ఊళ్లోవాళ్ళు తినగా మిగిలిన స్వీట్లు, చాక్లెట్లు ఊరిబయట కుప్పగా పోయసాగారుట. అప్పట్నించీ ఆ ఎలుగుల బెడద కొంతవరకూ తగ్గింది. దాంతో వేటగాళ్ళ సమితి అధ్యక్షుడికో ఐడియా వచ్చింది. అసలు ఎలుగుల్ని ఊరుదాకా రానివ్వడం ఎందుకని అడవిలోనే కీలకస్థానాల్లో వాటికిష్టమైన చాక్లెట్లని రెడీగా సిద్ధం చేస్తున్నారుట. అప్పట్నించి ఎలుగుబంట్లు ఊరి దరిదాపులకి రావడం మానేసాయిట.

-తటవర్తి

